# వార్షిక పరీక్షలు - ఏప్రిల్ 2011

**సెట్ - 2**

తరగతి : 7 విషయం : తెలుగు (ద్వితీయ భాష)

మాధ్యమం : ఆంగ్లం మార్కులు : 50 (మౌఖిక + రాత)

===========================================================

## మౌఖిక పరీక్ష - 10 మార్కులు

## I. వినడం, ఆలోచించి మాట్లాడటం - 5 మార్కులు

**కింది పేరాను ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి.**

జనాభా పెరుగుతున్న కొద్దీ అవసరాలు పెరుగుతాయి. ఆ అవసరాలను తీర్చుకోవడానికి మనిషి అడవులను, చెట్లను నాశనం చేస్తూనే ఉన్నాడు. 2006లో కొంత మంది వ్యాపారులు. పారిశ్రామికవేత్తలు గోవాలో అందమైన పచ్చని కోస్తా ప్రదేశాలలో పెద్ద ఎత్తున కట్టడాల నిర్మాణం మొదలు పెట్టాలని ప్రయత్నించారు. 105 కిలోమీటర్లు పచ్చని కోస్తాప్రదేశం దానికి బలైపోయేది. అయితే గోవాలో నివసించే సామాన్య జనం ధర్నా చేసి తమ పచ్చని గోవాను "రియల్ఎస్టేట్" వారి చేతిలో పెట్టబోమని ఖచ్చితంగా చెప్పారు. పర్యావరణం తమకు అమూల్యమైనదని పారిశ్రామికవేత్తలకు తెలియజేశారు. ఆఖరికి ప్రజలే గెలిచారు. ఐదు నెలలు పోరాడి తమ పచ్చని నగరాన్ని దక్కించుకున్నారు. జనం తిరగబడకపోతే ఇప్పటికే అక్కడి కోస్తా ప్రదేశం చెట్లకు బదులు పెద్ద పెద్ద బంగళాలతో, వ్యాపార సంస్థలతో నిండి ఉండేది.

**పిల్లలను కింది ప్రశ్నలు అడగండి**

1. మనిషి తన అవసరాల కోసం ఏం చేస్తున్నాడు? దీని వల్ల ఏం నష్టం జరుగుతున్నది?
2. గోవా ప్రజలు చేసిన పని సరైనదేనా? ఎలా చెప్పగలవు?

## II. ధారాళంగా చదవడం, వ్యక్తపరచడం - 5 మార్కులు

కింది వార్తను చదవండి. అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పండి.

### జాతర పనులకు శ్రీకారం

కీసర: కీసరగుట్టలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 5 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా చేయాల్సిన పనులను సోమవారం ఆలయ చైర్మన్ తటాకం శ్రీనివాస్‌శర్మ లాంఛనంగా ప్రారంభించారు. బ్యారికేడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత మిగతా ఏర్పాట్లు చేస్తామని ఆయన వివరించారు. జాతర జరిగే ఐదు రోజుల్లో తడికల పందిళ్లు, దీపాలంకరన, పుష్పాలంకరణ, వంట చెరుకు, తాత్కాలిక అదనపు సిబ్బంది నియామకానికి ఫిబ్రవరి 3న టెండర్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హస్విత కాలేజీ నుంచి ఆలయం వరకు బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయన్నారు.



బారికేడ్ల పనుల్లో సిబ్బంది

కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.

1. ఈ వార్త దేని గురించి ఉన్నది?
2. కీసరలో బ్రహ్మోత్సవాలు ఎప్పుడు జరుగుతాయి?
3. జాతర కొరకు ఏఏ ఏర్పాట్లు చేస్తున్నారు?
4. ఆలయ చైర్మన్ ఎవరు?
5. వార్త శీర్షిక ఏమిటి?